# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-2 తేదిః 22.9.2014.

తెలంగాణలోని రైతులకు లక్ష రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేస్తూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాలు జారీ చేశారు. పంట రుణాల మాఫీ విధి విధానాలు ఖరారు చేయడానికి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఏర్పాటయిన మంత్రుల కమిటీ సోమవారం తమ సిఫారసులను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు అందించారు. మంత్రులు చేసిన సిఫారసులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. తెలంగాణలోని రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం తీసుకున్న వెంటనే మంత్రులు ముఖ్యమంత్రిని అభినందించారు. తెలంగాణ రైతులు ఈ నిర్ణయం వల్ల ఎంతో ఊరట చెందుతారని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. 17 వేల కోట్ల రూపాయల వరకు రుణ మాఫీ జరుగుతుందని ఇందులో మొదటి విడతగా రూ.4,250 కోట్లను వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. బ్యాంకులు రైతుల రుణాలను రెన్యూవల్ చేస్తాయని కూడా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా కొత్త రుణాలు పొందకుంటే క్రాప్ ఇన్సూరెన్సు సౌకర్యం కోల్పోయే ప్రమాదం వున్నందున తొందరగా నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ నెలాఖరులోగా రుణ మాఫీ వర్తించకుంటే వచ్చే నెలలో 12 శాతం అపరాద రుసుం కూడా రైతులకు పడేదని, ఇప్పుడు ఆ ప్రమాదం కూడా తప్పిందని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల రుణ మాఫీకి సంబంధించి తుది నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మంత్రి వర్గ ఉప సంఘం మంగళవారం బ్యాంకర్లతో సమావేశం కానుంది.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి డా.టి.రాజయ్య, మంత్రులు టి.హరీష్ రావు, ఈటల రాజేందర్, మహెందర్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం